

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి



మంగళవారం 1 జూలై 2025 7 పేజీలు


## గవర్నమెంట్ పాఠశాలలతో
# ప్రైవేట్ పాఠశాలలు పోటీపడాలి

- ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు కల్పించడానికి ప్రభుత్వం ముందుంది.
- జిల్లా కలెక్టరేట్ సమీకృత సముదాయంలో ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి టాపర్ విద్యార్థులకు సన్మానం
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి



2లో

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





## డ్రాపౌట్‌లు ఎక్కువగా ఉన్న బడులపై
# ప్రత్యేక దృష్టి సారించాలి
### - కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

డ్రాపౌట్ లు ఎక్కువగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి విద్యా శాఖ అధికారులకు సూచించారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో అన్ని సర్కారు బడులలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగేలా చొరవ చూపాలన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ సోమవారం మండల విద్యా శాఖ అధికారులతో సమీక్ష జరిపారు. జూన్ 06 నుండి 12 వరకు నిర్వహించిన బడిబాట సందర్భంగా నూతనంగా నమోదైన ప్రవేశాల గురించి ఒక్కో మండలం వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారం రోజుల పాటు విద్యార్థులు ప్రవేశాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ప్రభుత్వ బడులలో మెరుగుపడిన మౌలిక సదుపాయాలు, ఉత్తీర్ణత, భర్తీ అయిన టీచర్ల ఖాళీలు, నాణ్యమైన విద్యా బోధన, ఉచితంగా యూనిఫామ్ లు, టెక్ట్స్ బుక్కులు, నోట్ బుక్కులు సమకూరుస్తున్న విషయాల గురించి ఇంటింటికి వెళ్లి విద్యార్థులు, వారి తల్లి దండ్రులకు వివరిస్తూ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించేలా కృషి చేయాలన్నారు. కాగా, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో మౌలిక (మిగతా 2లో)

## ప్రతి గ్రామానికి బీటీ రోడ్ల కోసం
# ప్రణాళికలు సిద్ధం
### - ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

**సూర్య నిజాంసాగర్**

జుక్కల్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి బీటీ రోడ్లు వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో బీటి రోడ్ల పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ బీటీ రోడ్ల అంచనా విలువ సుమారు 6 కోట్ల 82 లక్షల రూపాయలు అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో కనీసం గ్రామాలలో రోడ్లు వేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు గ్రామాలలో పర్యటించిన ప్పుడే.. తాను ఎమ్మెల్యేగా గెలిచాక ముందుగా రోడ్లు వేయించాలని ధృడంగా నిశ్చయించుకున్నానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో (మిగతా 2లో)



## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పట్ల
# అధికారులు జవాబీదారుగా పని చేయాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్
- ప్రజావాణిలో పెండింగ్ దరఖాస్తులపై శ్రద్ధ పెట్టాలి
- 141 దరఖాస్తుల స్వీకరణ

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి 2లో



## సీఎం సహాయ నిధి చెక్కులు
# పంపిణీ చేసిన షబ్బీర్ అలీ

సూర్య ఇందూర్ 2లో




సూర్య దినపత్రికకు 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ.. తనకంటూ ప్రత్యేక స్థానాన్ని పొంది ప్రజాదరణ పొందుతున్న నేటి దినపత్రిక సూర్యకు

19వ వార్షికోత్సవ

శుభాకాంక్షలు

సూర్య

ఎగుల నర్సింలు
చైర్మ న్

మత్తమాల ప్రశాంత్ గౌడ్
వైస్ చైర్మన్

పాలక వర్గం డైరెక్టర్లు

విశ్వనాథం, సెక్రటరీ

ఎల్లారెడ్డి సహకార పరపతి సంఘం

ఎల్లారెడ్డి మండలం

# గవర్నమెంట్ పాఠశాలలతో ప్రైవేట్ పాఠశాలలు పోటీపడాలి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో, నిజాంబాద్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాల లతో ప్రైవేట్ పాఠశాలలో పోటీ పడాలని ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చి దిద్దాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. సోమవారం నిజామాబాద్ కలెక్టరేట్ సమీకృత సముదాయంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి టాపర్ విద్యార్థులకు సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గవర్నమెంట్ పాఠశాల విద్యార్థులతో ప్రైవేటు పాఠశాల విద్యార్థులు పోటీ పడే విధంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలకు ఒక విద్యార్థిపై లక్ష రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని, ఆ ఖర్చు ఖర్చు కాదని పెట్టుబడి అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారని తెలిపారు, ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారు ఐఏఎస్ లు, ఐపీఎస్ లు, శాస్త్రవేత్తలు, డాక్టర్లు , పెద్ద పెద్ద మేధావులు అయ్యారని అన్నారు. అలాగే తన గురించి చెబుతూ చిన్నప్పటినుండి గవర్నమెంట్ పాఠశాలలో చదివినినని, డాక్టర్ వృత్తిలో రాణించానని, ప్రస్తుతం ఎమ్మెల్యే ప్రజలకు ప్రత్యక్షంగా సేవలు చేస్తున్నానని అన్నారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఎంతో మేధస్సును కలిగి ఉన్నారని, విద్యార్థులను తమ సొంత వారీగా పరిగణించి, వారికి అనుకూలమైన రీతిలో చదువు చెప్పి, గొప్పగా తీర్చిదిద్దాలని అన్నారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ఎక్కువ శ్రద్ధ చూపి, వారిని టాపర్ గా నిరూపించాలని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. విద్యార్థులకు కావలసిన మౌలిక వసతులు అనగా టాయిలెట్ రూములు, నీటి వసతి, దుస్తువులు, రాగి జావా వంటివి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విద్య పైన ప్రత్యేక దృష్టి పెట్టి , అన్ని రకాలుగా విద్యార్థులకు ఆదుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు డ్రాప్ అవుట్ కాకుండా ఆ పాఠశాల సంబంధించిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అందరూ కలిసి ఎన్ రోల్మెంట్ చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాల సంబంధించిన ఇన్ఫ్రాస్ట్రక్చర్ కల్పిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల పదవ తరగతిలో టాపర్గా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు శాలువాతో సన్మానించి, మెమెంటోలు అందించడం జరిగింది. అలాగే సోమవారం రోజున పదవి విరమణ చేస్తున్న ఎంఈఓ లకి, ప్రధానోపాధ్యాయులకు రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి సన్మానించడం జరిగింది. అనంతరం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోధన్ శాసనసభ్యులు మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హుందాన్, రాష్ట్ర కో-ఆపరేటివ్ సొసైటీ మానాల మోహన్ రెడ్డి, చైర్మన్ ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, జిల్లా గ్రంథాల చైర్మన్ అంత రెడ్డి రాజారెడ్డి, డీఈఓ అశోక్, ఎంఈఓ లు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డి శ్రీనివాస్ సేవలు మరువలేనివి

## - నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి

**ఇందూర్ సూర్య**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మాజీ పిసిసి అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు, నిజామాబాద్ జిల్లాకు చేసిన అభివృద్ధి, సేవలు మరువలేనివని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. ఆదివారం రోజున డి శ్రీనివాస్ విగ్రహ ఆవిష్కరణ చేసిన విషయం తెలిసిందే. జిల్లా కాంగ్రెస్ పార్టీ, నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ నియోజకవర్గ ఆధ్వర్యంలో సోమవారం రోజున ధర్మపురి శ్రీనివాస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం ధర్మపురి శ్రీనివాస్ స్వర్గస్తులైనప్పుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజామాబాద్ కు వచ్చి డి శ్రీనివాస్ పైన కాంగ్రెస్ పార్టీ జెండాను కప్పినట్టు గుర్తు చేశారు. తెలంగాణ పిసిసి అధ్యక్షుడిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిసిసి



అధ్యక్షుడిగా రాష్ట్రానికి, జిల్లాకు, కాంగ్రెస్ పార్టీకి ఎంతో కృషి చేశారాని అన్నారు. మాజీ మంత్రి షబ్బీర్ అలీ, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ శోకసముద్రంలో ఉన్నప్పుడు సిఎం రేవంత్ రెడ్డి వచ్చి డి శ్రీనివాస్ కుటుంబాన్ని ఓదార్చారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి డి శ్రీనివాస్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని విన్నవించుకోగా, రాష్ట్ర ప్రభుత్వం అన్ని అనుమతులు ఇచ్చిందని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. తాను ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు డి శ్రీనివాస్ తో సన్నిహితం ఏర్పడ్డాయని అన్నారు. ఆయన చాలా సున్నితమైన మనిషి అని, ఆయన సిద్ధాంతాలను, ఆశయాలను కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షులుగా ఉండి కాంగ్రెస్ పార్టీకి దిశ నిర్దేశం చేశారని, రాజనీతి అనుభవజ్ఞుడని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హుందాన్, సహకార కార్పొరేషన్ చైర్మన్, డిసిసి అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, ఏం సి సి చైర్మన్ ముప్పగంగారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరాల రత్నాకర్, శరత్, ఐ సి డి ఎం ఎస్ మాజీ చైర్మన్ మునిపల్లి సాయా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొలసాని శ్రీనివాస్, డిసిసి డెలికేట్ ధర్మ గౌడ్, రూరల్ యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్, నిజాంబాద్ రూరల్ నియోజకవర్గ మండలాల అధ్యక్షులు, వివిధ గ్రామల గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

# అధికారులకు సహకరించినప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయి

## - సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా పని చేద్దాం - ఇందిరమ్మ ఇళ్లకు 2500 కే ఇసుక తరలింపు

## - మంచినీటి సమస్యలు లేకుండా చూడాలి....గృహ లబ్ధిదారులకు రుణ అనుబంధం చేశాం....

## - పరిశుద్ధ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి - బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**సూర్య బోధన్ రూరల్**

అందరం కలిసికట్టుగా ఉంటూ నియోజక వర్గంలోని అన్ని సమస్యలను పరిష్కరించు కుందామని మాజీ మంత్రి,బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి అన్నారు.సోమవారం బోధన్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అది కారులు,ప్రజా ప్రతినిధులకు సమీక్ష సమా వేశాన్ని నిర్వహించారు.ప్రజలు అధికారులకు సహకరిస్తూ వారి వారి సమస్యలను పరిష్కరి ంచుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు 2500 రూపాయలకే ఇసుకను అందించాలని ఆదేశాలు చేశారు.మంచినీటి సరఫరాలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు నీరు అందించాలని ఆదేశించారు. మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ముందస్తు చర్యలను తీసుకోవాలని కోరారు.ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికి డ్వాక్రా గ్రూపుల ద్వారా సహకారాన్ని అందించ నున్నట్లు స్పష్టం చేశారు.10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం చేయడం



సంతోషంగా ఉందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు మంచి ఫలితాలను సాధించడం అభినందనీయవ ఎన్నారు. కొత్త రేషన్ కార్డుల కొరకు మీసేవ కేంద్రాలలో అధిక డబ్బులు వసూలు చేస్తున్నట్లు న్యూస్ పేపర్లలో కథనాలు వచ్చిన నేపథ్యంలో అధి కారులు అప్రమత్తంగా ఉంటూ అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్,బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో,ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ అందాని,పిసిసి డెలిగేట్ గంగా శంకర్, మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ప్రజా ప్రతినిధులు,పలు మండలాల ఎంపీడీవోలు ఎంపీవోలు,ప్రభుత్వ శాఖల అధికారులు,బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రాపౌట్ లు ఎక్కువగా ఉన్న బడులపై ప్రత్యేక దృష్టి సారించాలి

(మొదటి పేజి తరువాయి)

సదుపాయాల మెరుగుదల కోసం చేపట్టిన మరమ్మతు పనులను వేగంగా పూర్తి చేయించాలని, ఈ పనులకు నిధులు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. అవసరమైన బడులలో కిచెన్ షెడ్ లు వంటి వాటి నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపాలన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థి కళాశాలల్లో చేరేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు. పదవ తరగతి పూర్తి చేసుకుని పై చదువులలో చేరని వారిని గుర్తిస్తూ, ఒక్కో విద్యార్థి వారీగా పూర్తి వివరాలు సేకరించాలని ఆదేశించారు. ఇప్పటికే అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పూర్తిస్థాయిలో పంపిణీ జరిగాయని, నోట్ బుక్కులు కూడా 80 శాతం వరకు పంపిణీ అయ్యాయని మిగతా వాటిని కూడా జిల్లాకు కేటాయించిన వెంటనే విద్యార్థులకు ఆయా పాఠశాలల వారీగా అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒక జత ఏకరూప దుస్తులు ఇప్పటికే విద్యార్థిని విద్యార్థులకు అందించామని, రెండవ జత యూనిఫామ్ లను మహిళా స్వయం సహాయక సంఘాలు త్వరగా కుట్టించి ఇచ్చేలా కృషి చేయాలని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఈఓ అశోక్, ఎంఈఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన షబ్బీర్ అలీ

**సూర్య ఇందూర్**

నిజామాబాద్ అర్బన్ నియోజక వర్గంలోనీ పలు కాలనీల లోని బాధితులకు సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయించడం జరిగింది. అనారోగ్యంతో అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో కొంత ఉపశమనం కలిగిస్తాయి అన్నారు పేదలకు సహాయంగా అండగా. నియోజకవర్గ ప్రజల మంచి మాత్రమే కోరుకుంటామన్నారు ఇందిరమ్మ ఇండ్లు మరియు కొత్త రేషన్ కార్డులు అర్హులకు అందిస్తాం ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే అమలు చేస్తున్నాం రుణమాఫీ చేసి చూపించాం రైతు భరోసా అందిస్తున్నాం మహిళలకు ఉచిత బస్సు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకముద్వర నిరుద్యోగ యువకులు స్వయం ఉపాధి దక్కుతుందన్నారు

## ప్రతి గ్రామానికి బీటీ రోడ్ల కోసం ప్రణాళికలు సిద్ధం

(మొదటి పేజి తరువాయి)

ముందుకు వెళ్తుందని, ఆయన సహకారంతో జుక్కల్ నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. నియోజకవర్గంలో సీ.సీ రోడ్ల నిర్మాణం కోసం ఇప్పటి వరకు మొత్తం 33 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. గత పాలకులు చేయలేని అసాధ్యమైన పనులు కూడా చేపడుతున్నామని అన్నారు. అసమర్థ నాయకుల వల్ల ఆగిపోయిన లెండి,నత్తనడకన సాగుతున్న నాగమడుగు ప్రాజెక్టుల పనులు నేడు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు.నియోజకవర్గంలో ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, ఇక ముందు కూడా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు.రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు.సన్న రకం వడ్లకు క్వింటాలుకు 500 బోనస్ ఇచ్చి అన్నదాతకు అండగా నిలిచాడన్నారు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న ప్రజా ప్రభుత్వానికి అండగా నిలబడి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని కోరారు

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పట్ల అధికారులు జవాబీదారుగా పని చేయాలి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



అధికారులు జవాబీదారుగా విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పేర్కొన్నారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం రోజున ప్రజల నుంచి కలెక్టర్ , అదనపు కలెక్టర్ విక్టర్ ,లోకల్ బాడీ కలెక్టర్ చందర్ డిఆర్డిఓ పి.సురేందర్, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడారు. పెండింగ్ దరఖాస్తులపై శ్రద్ధ పెట్టాలని , ప్రజావాణిలో మొత్తం 141 దరఖాస్తు వచ్చాయని, వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను కూలం కషంగా పరిశీలించి, పెండింగ్ ఉంచకుండా, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నీరా పాయింటే లక్ష్యం

## -లైసెన్స్ కోసం ఇబ్బందులు పెడుతున్న ఎక్సైజ్ అధికారులు.

## -గ్రామంలో ఒకే ఒక గౌడ కుటుంబం.



**సూర్య -బాన్సువాడ**

కల్తీకల్లు మత్తులో పల్లె ప్రజలు జోగడం మనం చూస్తూనే ఉంటాం. కల్తీ కల్లు సేవించి పలువురు ప్రాణాలమీదకుకూడా తెచ్చుకుంటున్నారు. ఇటీవల బాన్సువాడ,ఎల్లారెడ్డి వర్గాల్లో కల్తీ కల్లు సేవించి వందకు మించి అస్వస్త గురైన విష యం విధితమే.స్వచ్ఛమైన కల్లు దొరకడం గగనం అయిపోయిన ఈ రోజుల్లో ఓ గీత కార్మికుడు నీరా పాయింట్ పెట్టడానికి అన్ని ఏర్పాట్లు చేసుకున్నాడు. అయితే అధికారులు అడ్డు పుల్ల వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధర్నాకు సిద్ధమంటూ, ఫ్లెక్సీలు సిద్ధం చేసుకుంటున్నాడు. వివరాల్లోకెళ్తే బాన్సువాడ మండలం మొగులాన్ పల్లి గ్రామానికి చెందిన విట్టల్ గౌడ్ గీత కార్మికుడు. గ్రామంలో వారిది ఒక్కరిదే గౌడ కుటుంబం. కొంతకాలంగా లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకుంటే ఎక్సైజ్ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. తనకున్న ఎకరం పొలంలో 2015లో హరితహాంలో ప్రభుత్వం 500 ఈత మొక్కలు మంజూరు చేసింది. అంతకుముందు 2009లో సొంత ఖర్చులతో 700 ఈత మొక్కలు నాటించారు. వాటి సంరక్షణకు రూ. ఐదు లక్షలు వరకు ఖర్చు చేశాడు. ప్రస్తుతం చెట్లు ఈతకు వచ్చాయి. రెండేళ్ల క్రితం ఎక్సైజ్ అధికారులకు లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకుంటే ఇంతవరకు లైసెన్స్ మంజూరు చేయలేదు. విటల్ గౌడ్ హైకోర్టును ఆశ్రయించాడు.గ్రామంలో స్వచ్ఛమైన కల్లు విక్రయించడానికి గ్రామ పంచాయతీ నుంచి అనుమతి తీసుకొని ఎక్సైజ్ అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. అధికారులు మాత్రం నిబంధనల ప్రకారం లైసెన్సు ఇవ్వడానికి ఆస్కారం లేదని తేల్చి చెప్తున్నారు. తిరుమలా పూర్, కొత్తబాది, మొగులాన్ పల్లి లో అధికారిక ంగా మూడు లైసెన్స్ లో ఉన్నప్పటికీ ఆరుగురు కల్లు దుకాణాలు పెట్టుకొని విక్రయిస్తున్న అధికారులు చర్యలు తీసుకోవడంలేదని విట్టల్ గౌడ్ ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం నీరాను ప్రోత్సహిస్తుం దని, నీరా అమ్మకాలే లక్ష్యంగా ఈత వనాలను సంరక్షించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని వాపోతున్నాడు. అధికారులు కూడా గుత్తేదారులకు మద్దతు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధన ప్రకారమే నడుచు కుంటున్నాం.యాదగిరి రెడ్డి, ఎక్సైజ్ సిఐ.మొగులాన్ పల్లిలో కల్లు దుకాణం ఒకటి ఉంది. విట్టల్ గౌడ్ టిఎఫ్ టి లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. నిబంధనల ప్రకారం గ్రామంలో ఒకే దుకాణం ఉండాలి. ఈ విషయమై విట్టల్ గౌడ్ హైకోర్టును ఆశ్రయించడంతో కేసు నడుస్తోంది.కోర్టు తీర్పు పై ఆధారపడి ఉంది.

## రైతులకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి

**సూర్య,భీమ్‌గల్**



ఖరీఫ్ ప్రారంభం అయిన నేపథ్యం లో రైతులకు విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా చూడాలని సర్వసమాజ్ అధ్యక్షులు నీలం రవి కోరారు. సోమవారం ఈ మేరకు స్థానిక వ్యవసాయ అధికారులు, సహకార సంఘం అధ్యక్షులకు వేర్వేరుగా కలిసి వినతి పత్రం అందజేశారు. దేశానికి అన్నం పెట్టె రైతన్న లకు ఇబ్బంది లేకుండా చూసే బాధ్యత అధికారులు, నాయకు లపై ఉందన్నారు. ఖరీఫ్ లో రైతులు ఎంత సాగు చేస్తున్నారు, వారికి కావలసిన ఎరువులు, విత్తనాలు ఎంత అవసరం అనేది వ్యవసాయ శాఖ అధికారులు ఇప్పటికే అంచనా వేయడం జరిగిందని, అంచనా మేరకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. యూరియా కొరకు రైతులు తిరిగి ఇబ్బందులు ఎదుర్కోకుండా, యూరియా బ్లాక్ కాకుండా చూడాలని అన్నా రు. రైతులకు ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు విక్రయించే వ్యాపారులపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ఎప్పటికప్పు డు దుకాణాలను తనిఖీ చేయాలని తెలిపారు. రైతులకు నకిలీ విత్తనాలు, పురుగు మందులు అంతగట్టే వ్యాపారులపై నిఘా ఉంచి వ్యవసాయ చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు కొనుగోలు చేస్తున్న ఎరువులు, విత్తనాలు, పురుగు మందులకు బిల్లులు ఇచేలా చర్యలు తీసుకోవాలన్నారు. దుకాణాల్లో స్టాక్ వివరాలు, ధరల పట్టికలు ఏర్పాటు చేయించాలని అధికారులను కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సర్వసమాజ్ ఉపాధ్యక్షులు బర్ల మోహన్, బైండ్ల మహేష్ తదితరులు ఉన్నారు.

## నేడు బాబ్లీ గేట్ల ఎత్తివేత



**సూర్య రెంజల్**

తెలంగాణ- మహారాష్ట్ర ఇరువు రాష్ట్రాల ఒప్పందాల మేరకు బాబ్లీ గేట్ల ఎత్తివేసి దిగువకు నీటిని విడుదల చేయాలి. గతంలో గోదావరి నదిపై మహారాష్ట్ర ప్రభుత్వం బాబ్లీ ప్రాజెక్టును ఏర్పాటు చేసి దిగువకు నీటిని నిలిపివేసి, అడ్డుకోవడంతో సుప్రీంకోర్టు తీర్పు మేరకు ప్రతి సంవత్సరం జూలై ఒకటవ తేదీన బాబ్లీ 14 గేట్లను ఎత్తివేసి అక్టోబర్ 28 వరకు గేట్లను తెరిచి ఉంచవలసిందిగా ఆదేశాలు రావడంతో, ఇరు రాష్ట్రాల ఇరిగేషన్ శాఖ అధికారులతో పాటు కలిసి నీటిని విడుదల చేస్తారు. తెలంగాణలోని కందకుర్తి గోదావరి నది ప్రాంతం నుండి ఎస్సారెస్పీ లోకి వరద నీరు చేరుకుంటుంది.

### ఎమ్మెల్యే భూపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా

## కలిసిన ఆర్గుల్ రజక సంఘ సభ్యులు

**ఇందూర్ సూర్య**



నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ని జక్రాన్ పల్లి మండలం అర్గున్ గ్రామానికి చెందిన రజక సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి కి పుష్పగుచ్ఛం ఇచ్చి, చాలా కప్పి సన్మానించారు. అనంతరం రజక సంఘ అధ్యక్షులు విద్యాసాగర్ మాట్లాడుతూ నిజామాబాద్ రూరల్ నియోజవర్గం జక్రన్ పల్లి మండలం ఆర్గుల్ గ్రామంలో సంఘ భవన నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రారంభోత్సవానికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. అలాగే గ్రామంలో ఏర్పాటు చేసిన ఐలమ్మ విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆహ్వానించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జక్రాన్ పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి, రజక సంఘ ఉపాధ్యక్షులు సుధాకర్, సభ్యులు ప్రభాకర్,గంగాధర్ నారాయణ,జైపాల్ మైపాల్, రాజు శివకుమార్ శ్రీనివాస్ స్వామి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



**సూర్య -బాన్సువాడ రూరల్**

మలిదశ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని ఉద్యమకారుల జిల్లా అధ్యక్షుడు ఉడుత గంగాధర్ గుప్తా డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం మలిదశ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో శాంతియుత దీక్ష చేపట్టారు. ఉద్యమకారులకు 250 గజాల స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి నిధులు కేటాయించాలని పేర్కొన్నారు. ఈ దీక్షలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాబాగౌడ్, బాన్సువాడ ప్రధాన కార్యదర్శి గంజివార్ చందు, పవనగౌడ్, కృష్ణ, తూమ్ హన్మాండ్లు, సుభాష్, భాస్కర్ గౌడ్, కాల్వ శ్యామ్, విజయ్, మహేష్, గంగారామ్, హన్మాండ్లు, రాజు, చందర్ నాయక్, బీమ్ నాయక్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యువజన అధికారి (డి వై ఎస్ ఓ )పదవి విరమణ

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ జిల్లా చిట్టాపూర్ చెందిన జక్కుల ముత్తెన్న మహబూబ్నగర్ జిల్లాలో 1991లో టెక్నికల్ అసిస్టెంట్గా ప్రభుత్వ ఉద్యోగంలోకి ప్రవేశించి, సమర్థవంతమైన విధి నిర్వహణతో జిల్లా యువజన క్రీడల అధికారి (డివైఎస్ఓ) స్థాయికి ఎదిగారు. విధి నిర్వహణలో ఎటువంటి మచ్చ లేకుండా 34 ఏళ్లపాటు కర్తవ్యాన్ని నిర్వర్తించిన ముత్తెన్న ఈ రోజు పదవీ విరమణ పొందుతున్నారు. సీఎం కప్,యూత్ ఫెస్టివల్స్, స్వయం ఉపాధిరుణ పథకాలు, ఇంటర్ డిస్ట్రిక్ట్ కార్యక్రమాల ద్వారా వేలాది మందికి ఉపయోగకరమైన సేవలు అందించారు. అంతర్నిహిత నిజాయితీ, పారదర్శకతతో ఆయన అందరి మన్ననలూ పొందారు. జిల్లా క్రీడాభివృద్ధికి ఎంతగానో తోడుపడ్డారు. అయన పదవి విరమణ సందర్భంగా ఈ రోజు శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమం లో కబడ్డీ కోచ్ మీసాల ప్రశాంత్ కుమార్, సురేష్, సందీప్ గౌడ్, శేఖర్ తదితరులు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పి పి శ్యాం గోపాల్ ని ఘనంగా సన్మానించిన లైన్స్ క్లబ్, బార్ అసోసియేషన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




గవర్నమెంట్ ప్లీడర్ గా నియమితులైన అడ్వ కేట్ శ్యామ్ గోపాల్ గారిని కామారెడ్డి లయన్స్ క్లబ్ సభ్యులు, ప్రతినిధులు, బార్ కౌన్సిల్ హాల్ లో సోమవారం రోజు ఘనంగా సన్మానించినారు,శ్యాంగోపాల్ గవర్నమెంట్ ప్లీడర్ గా మరిన్ని మంచి సేవలు అందించి ప్రభుత్వం మరి యు ప్రజలకు మంచి జరిగే విధంగా వ్యవహరించాలని పలువురు లయన్స్, మరియు మిత్రబృందం ఆకాంక్షింస్తున్నట్టు తెలిపారు.కార్యక్రమం లో లయ న్స్ ప్రతినిధులు పార్శి కాంశెట్టి, గంప అశోక్, ధర్మరాజు, కార్యదర్శి ప్రవీణ్ , పీ వీ నరసింహం గారు నిమ్మ దామోదర్, గజ్జెల భిక్షపతి, దోమకొండ శ్రీనివాస్, తదితరులతో పలు మిత్రులు హాజరయ్యారు,సీనియర్ న్యాయ వాదులు శంకర్ రెడ్డి , ప్యదీప్ రెడ్డి , నరేష్ కుమార్ , బార్ కౌన్సిల్ అధ్యక్షులు నంద రమేష్లు పాల్గొన్నారు.

## పేదలకు భూమి పట్టాలు ఇవ్వాలి
## కే చంద్రశేఖర్ సిపిఎం జిల్లా కన్వీనర్



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి లో నివసిస్తున్న పేద వారికి భూమి పట్టాలను వెంటనే ఇవ్వాలని ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం రోజునధర్నా చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలోని రామేశ్వర్ పల్లె ఇతర గ్రామాల సంబంధించిన సర్వే నంబర్170. 174 గల సర్వే నంబర్లు లో పేద కార్మికులు బడుగు బలైన వర్గాల వారు గత 20.25 సంవత్సరాల నుంచి ఉంటున్నారు వారికి పాములు తేళ్లు కుట్టి చనిపోయిన వారికి ఆధారం లేకపోవడంతో అక్కడే ఉంటున్నారు.ప్రభుత్వమే ఇల్ల పట్టాలు ఇవ్వాలని ఐదు లక్షల రూపాయలు ఇచ్చి పేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని అలాగే ప్రభుత్వం నుండి వచ్చే బెనిఫిట్స్ ఇవ్వాలని వారికి బ్యాంకు లోన్లు కూడా ఇవ్వాలని లేనిపక్షంలో దీపం పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై పోరాడవలసి వస్తుందని వెంటనే సర్వే చేసి వారికి న్యాయం చేయాలని లేని పక్షంలో దీనికి ప్రభుత్వ బాధ్యత వహించవలసి ఉంటుందని వారు డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రంలో. గుడిసె బాధితులు రమేశ్వర్ పల్లి. నివాసులు స్థానికులు రాజమణి. సునీత. రజిత. కొమ్రా. లలితా.అస్మా.పార్వవా.రాజమణి .సుకన్య.సుంకరి రాజమణి.లక్ష్మి.కదం రూప. తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం సందర్భంగా వ్యవసాయ రైతులు, విద్యుత్, గృహ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి..!

## - రైతులు విద్యుత్ కంచే వేస్తే చట్ట రీత్యా చర్యలు చేపడతాం....!





### - డిఈ విజయసారథి

**సూర్య ఎల్లారెడ్డి**

విద్యుత్ వినియోగదారులు, ముఖ్యంగా రైతులు విద్యుత్ ప్రమాదాల పట్ల అత్యంత జాగ్రత్త వహించాలని ఎల్లారెడ్డి డివిజన్ డి ఈ విజయ సారథి స్పష్టం చేశారు. సోమవారం సూర్య మేజర్ న్యూస్ తో చరవాణి లో మాట్లాడారు ఆయన మాట్లాడుతూ రైతులు, వినియోగదారులు సొంతంగా విద్యుత్ కు సంబంధించిన పనులు ఎట్టి పరిస్థితిల్లో చేయకూడదని వివరించారు. కంటి కి కనపడని విద్యుత్ పట్ల పంట పొలాల మధ్య తిరిగే రైతులు జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు, ప్రతి విద్యుత్ వైర్లలో కరెంట్ ప్రసారం అవుతుందన్న అవగాహనతో మెలగాలని అన్నారు.తెగిపడిన, వేలాడుతున్న, వదులుగా తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను తాకరా దు, ప్రమాదకరంగా ఉన్నటువంటివి ,గమనించిన వెంటనే సంబందిత విద్యుత్ సిబ్బందికి టోల్ ఫ్రీ నెం. 1912 ద్వారా లైన్మెన్ లకు తెలియచేయ గలరు. ఇండ్లలో బట్టలు ఆరవేసే జి.ఐ దండెము /వైర్ల వలన విద్యుత్ వైర్ల లో ఇన్సులేషన్ సరిగ్గా లేకపోవడం వలన దండె ము లకు విద్యుత్ సరఫరా అయ్యి షాక్ గురయ్యే ప్రమాదం ఉందని, కనుక ప్లాస్టిక్ దండెములను ఉపయోగించాలని, తద్వారా విద్యుత్ ప్రసారం కాకుండా విద్యుత్ ప్రమాదాల ను నియంత్రించ వచ్చున్నారు.అలాగే ఇంటి ముందు రేకులకు కూడా విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉందని వివరించారు. కనుక స్థంభం నుండి విద్యుత్ సరఫరా అయ్యే వైర్లను ఎట్టి పరిస్థితుల్లో దండెంలకు, రేకులకు తగలకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. పశువుల యాజమానులు మేతకు తీసుకువెళ్ళినప్పుడు కరెంట్ ట్రాన్సాఫర్మర్లు స్థంబాల దగ్గరికి వెళ్లకుండా మేకల, పశువుల కాపరి వాళ్ళుజాగ్రత్త వహించాలని కోరారు. ఒక వేళా కరెంట్ వైర్లు కింద పడీ ఉంటె కాపరి వాళ్ళు గమనించి పశువులను వాటిని తాకకుండా అప్రమత్తం చేయాలనీ సూచించారు .ఇంటి వైరింగ్ కు సరైన ఎర్తింగ్ చేయండి నాణ్యమైన ప్లగ్గులు , సెల్ ఫోన్ చార్జర్లను ఉపయోగించండి. సెల్ ఫోన్ ఛార్జింగ్ పెట్టి తడి చేతులతో తాకి మాట్లాడం వలన షాక్ కు గురై చనిపోతున్నారు. దయచేసి చార్జింగ్ బంద్ చేసి మాట్లాడవలసిందిగా వినియోగదారులను కోరా రు. ఎవరికైనా పొరపాటున కరెంట్ షాక్ సంభవి స్తే దగ్గరలోని వ్యక్తులు షాక్ కు గురైన వ్యక్తిని రక్షించాలన్న అతృతతో ప్రమాదం సంభవించిన వ్యక్తిని ముట్టుకోరాదు. షాక్ కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని (కర్ర, ప్లాస్టిక్ లాంటి) వస్తువులను వాడడమే సరియైన పరిష్కారం. వినియోగదారుల గృహాలలోని నాణ్యమైన వైరింగ్ లేకపోవడం వల్ల, నాసిరకం విద్యుత్ పరికరాలు వాడటం వలన, రైతులు స్విచ్ బోర్డు,మోటార్ స్టార్టర్ దగ్గర భద్రత ప్రమాణాలు పాటించక పోవడం వలన విద్యుత్ ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని అన్నారు. ముఖ్యం గా రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం నాణ్యతలేని వ్యవసాయ పంపు సెట్లను వినియో గించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున, కరెంటు మోటార్లను కాని, పైపులను కాని, ఫుట్ వాల్వుల ను కాని ఏమరపాటుతో తాకకూడదు. వ్యవ సాయ వంపుసెట్లను స్టార్టర్ల ను విధిగా ఎర్త్ చేయాలి. విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగుతాయి. ఎర్త్ చేయబడని మోటార్లు, స్టార్టర్లు, జి.ఐ. పైపులు ఫుట్ వాల్వు తాకడం అత్యంత ప్రమాదకరం ఎర్తింగ్ అనేది చాలా సులభంగా చేసుకోవచ్చు. రైతులు, గృహ వినియోగదారులు స్వయం గా చిన్న , పెద్ద కరెంట్ పను లను సొంతంగా చేసుకొని కొంతమంది ప్రాణాలు కోల్పుతున్నారని, చాల బాధాకరమని, అనుభవం ఉన్న ఎలెక్ట్రీషియన్ తో పనులు చేసుకోగలని పేర్కొన్నారు. విద్యుత్ కంచెల వలన రైతులకు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. కావున రైతులు అప్రమతంగా ఉండాలని ఎవరైనా విద్యుత్ కంచెలు ఏర్పాటు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలని కోరారు . విద్యుత్ కంచె ఏర్పాటు చేయడం. చట్ట రీత్యా నేరం అని ఆయా రైతులకు తెలియజేస్తున్నట్లు అన్నారు. విద్యుత్ సిబ్బంది చేయదగిన పనులు అనగా, ట్రాన్స్ ఫార్మర్ల వద్ద అధికారంగా ఫ్యూజులు మార్చుడం, రిపేరుచేయడం, ఎబి స్విచ్ ఆపరేట్ చేయడం, కాలిన తీగలను సరి చేయడం ప్రమాదకరం, వ్యవసాయ మోటార్లకు గృహాలలో నాణ్యత గల, అతుకులు జాయింట్లు లేని సర్వీసు వైరును మాత్రమే ఉప యోగించాలి. గ్రామీణ వినియోగదారులు తమ పరిధిలోని క్షేత్ర స్థాయి విద్యుత్ సిబ్బంది లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ మరి యు సబ్ ఇంజనీర్, సెక్షన్ ఆఫీసర్ ర్లను సంప్రదించి వారి సేవలను పొందాలని ఆయన కోరారు, ఇటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సంప్రదించాలని కోరారు.





## కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా ప్రభుత్వ గణాంకాల పుస్తకవిష్కరణ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలో కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి జరుగుతుండగా జిల్లా గణాంకాల స్టాటిస్టికల్ పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు. సోమవారం రోజున District Hand Book of Statistics 2023-24 పుస్తకమును ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ. ఆశిష్ సాంగ్వాన్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో వి. విక్టర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ), బి. చందర్, అదనపు కలెక్టర్ (LB), యల్. శివ కుమార్, ఇంచార్జీ CPO తో పాటు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టీవీ ఛానల్ పై జరిగిన దాడి అమానవీయ చర్య

## కామారెడ్డి ఎస్పీ చైతన్య రెడ్డిని కలిసిన TUWJ(IJU) సభ్యులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




మహా టీవీ ఛానల్ పై జరిగిన దాడినీ కామారెడ్డి TUWJ (iju) యూనియన్ ఆధ్వర్యంలో ఖండించారు. కామారెడ్డి ఏ ఎస్ పి చైతన్య రెడ్డి కి సోమవారం రోజున వినతి పత్రం సమర్పించారు.. ఈ సందర్భంగా జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పట్నం శెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ మీడియా పత్రికల స్వేచ్ఛకు కలిగేలా దాడులు చేయడం సిగ్గుచేటు అన్నారు. మహా టీవీ ఛానల్ కార్యాలయం పై కొందరు దాడి చేసి ఫర్నిచర్, అద్దాలు, ధ్వంసం చేయడం జరిగింది... ఇప్పటి వరకు పోలీసులు కొందరిపై కేసులు నమోదు చేయడం జరిగింది అన్నారు... పత్రికా కార్యాలయాలపై, జర్నలిస్టులపై తరచూ దాడులు జరుగుతున్నాయని వీటిని నియంత్రించా ల్సినా బాధ్యత ప్రభుత్వంపైనే ఉందన్నారు ... వెంటనే ప్రభుత్వం కఠినమైన చట్టాలను తీసుకువచ్చి జర్నలిస్టులపై దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు, అభిద్, రాజేష్, శ్రీకాంత్, చక్రి, , శంకర్,రామేశ్వర్,శివ, రజాక్, సంగారాజు, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

### - షబ్బీర్ అలీ

**సూర్య- బిక్కనూర్**



స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సూచించారు. సోమవారం టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్ర కరణ్ రెడ్డి అదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా నియమితులైన సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని ఇంద్రకరణ్ రెడ్డి కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించా రు. తనపై నమ్మకంతో తనకు పార్లమెంట్ ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించి నందుకు షబ్బీర్ అలీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, కామారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి రాజా గౌడ్, బిబిపేట పార్టీ మండల అధ్యక్షుడు సుతారి రమేష్, మండలంలోని రామేశ్వర్ పల్లి సీనియర్ నాయకులు వినోద్ గౌడ్, శశి కుమార్, కొండల్ రెడ్డి, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## జంగంపల్లిలో సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని జంగంపల్లి గ్రామ పంచాయతీ కార్యాల యం వద్ద సోమవారం హెచ్ ఐవి, టిబి, రక్తపోటు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులపై గ్రామ స్తులకు వైద్యులు సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ అధికారి విజయ మహాలక్ష్మి మాట్లాడుతూ టీబి, హెచ్ఐవి రహిత మండలం కోసం వైద్య ఆరోగ్య సిబ్బంది కృషి చేస్తున్నారని, ప్రజలు వైద్యులకు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సూపర్వైజర్లు గంగమని, మంజూర్, జిల్లా టీబి సూపర్వైజర్ శోభారాణి, శ్యామ్, గ్రామపంచాయతీ కార్యదర్శి గుడిసె బాబు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష సమావేశం

**సూర్య- బిక్కనూర్**



మండల పి హెచ్ సి పరిధిలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల ఆరోగ్య సిబ్బందితో సోమవారం మండల వైద్యాధికారి హేమీమా నెలవారి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జూన్ నెలలో చేపట్టిన కేంద్ర రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాల వివరాలను ఆరోగ్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ప్రమాదకరమైన డెంగ్యూ మలేరియా వ్యాధులు ప్రబలకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు

## ప్రతి ఒక్క వ్యక్తి సమాజంలో భాగమే

**సూర్య రాజంపేట**



సదాశివ నగర్ మండల్ ఆదర్శ పాఠశాల" చెలిమి" కార్యక్రమంలో భాగంగా ఇంటర్మీడియట్ మరియు పాఠశాల విద్యార్థులకు సమాజ శ్రేయస్సు అంశం పైన మోటివేషన్ స్పీకర్ రమేష్ చైతన్య విద్యార్థులకు అవగాహన కల్పించారు సమాజంలో ప్రతి ఒక్క వ్యక్తి భాగమేనని ప్రతి ఒక్క వ్యక్తి తాను కూడా సమాజంలో భాగమే అనుకొని తన వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ ఈ సమాజ అభివృద్ధి కోసం పాటుపడాలని అన్నారు సమాజంలో వస్తున్న మార్పులను విద్యార్థి దశ నుండే పరిశీలించాలని దీని కోసం దినపత్రికలు చదవడం అలవాటు చేసుకోవాలని పత్రికలు పుస్తకాలు చదవడం వలన పఠన శక్తి పెరగడమే కాకుండా విద్యార్థులకు సామాజిక విషయాల పట్ల అవగాహన కలుగుతుందని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజారెడ్డి అధ్యాపకులు నాగరాజు ఇతర అధ్యాపక బృందం, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల పట్టణ సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

## - అధ్యక్ష అభ్యర్థి అర్వపల్లి పురుషోత్తం గుప్తా

**సూర్య ఇందూర్**

ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షునిగా, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా సేవలందించిన తాను అయినటువంటి జూలై ఆరవ తేదీన ఆది వారం ఉదయం 8 గంటల నుండి సాయ ంత్రం 5 గంటల వరకు శివాజీ నగర్ లోని శ్రీ నూతన వైశ్య ఉన్నత పాఠశాల మాణిక్యవన్లో అధ్యక్ష, కార్యవర్గ ఎన్నికలు నిర్వహించనున్నట్లు అధ్యక్ష అభ్యర్థి అర్వపల్లి పురుషోత్తం గుప్తా పేర్కొన్నారు సోమవారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ పట్టణం పట్టణంలోని ఆర్యవైశ్యులంతా తనకు మద్దతు తెలిపి ఈ ఎన్నికల్లో శాశ్వత సభ్యులు తమ అమూల్యమైన ఓటు వేసి అలాగే తమ ప్యానెల్ సభ్యులను కూడా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు తాము చేసేదే చెప్తామని చెప్పింది చేస్తామని ఆయన




అన్నారు తాము ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడిగా 2001 నుండి 27వ సంవత్సరం వరకు సేవలు అందించాలని, ఆ సమయంలోనే ఆర్యవైశ్యులకు ఒక కళ్యాణ మండపము ఉండా లని సంకల్పంతో తన సొంత నిధులతో ఒక ఎకరం స్థలంలో నేలకల్ రోడ్ లో కళ్యాణ మండపం విరాళంగా ఇవ్వడం జరిగిందన్నారు ఎందుకు దాతల సహకారం కూడా తీసుకొని నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. అలాగే బీద ఆర్యవైశ్య ఉత్తమ విద్యార్థుల ఉన్నత చదువులు ఆర్థిక లోటు పరంగా మధ్యలో ఆగిపోకూడదని సంకల్పంతో తాను చైర్మన్గా ఉంటూ మరికొంతమంది ట్రస్ట్ లీడర్ సహకారం తో శ్రీ వాసవి సేవా సమితి ఏర్పాటు చేసి ట్రస్ట్ ఈ ఆధ్వర్యంలో సుమారు 5 లక్షల రూపాయల వరకు స్కాలర్షిప్ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే 2023 2024 సంవత్సరంనకు కాను జిల్లా ఆర్యవైశ్య మహాసభకు అధ్యక్షులుగా సేవల ందించి జిల్లాలో ఉన్న అన్ని మండలాల్లోని ఆర్యవైశ్య సంఘాలను ఏకతాటిపైకి తెచ్చి ఆర్యవై శ్యలను రాజకీయంగా రాణించాలని ప్రభుత్వ కార్యదర్శిలను మరియు వారి కార్యవర్గ ంను చైతన్యవంతులను చేశామన్నారు. తనకు మరొక సారి ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడిగా ఆర్య వైశ్యులు అవకాశం కల్పించి ఆర్యవైశ్యుల అభి వృద్ధికి దోహదపడాలని ఆయన అన్నారు.

# వెల్నెస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించిన

## - బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

వెల్ నెస్ అడ్వాన్సుడ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను నిజామాబాదులో ప్రారంభించడం అభినందనీయమని మాజీ మంత్రి,బోధన్ ఎమ్మె ల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ కు దీటుగా కార్పొరేట్ హాస్పిటల్ కు ఏ మాత్రం తీసిపోకుండా,అత్యాధునిక వైద్య విధానంతో ఏడవ బ్రాంచ్ ను ఏర్పాటు చేయడం సంతోషం గా ఉందన్నారు.ఆదివారం వెల్ నెస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏడవ బ్రాంచ్ ను యాజ మాన్యం సుమన్ గౌడ్,వివేకానంద రెడ్డి,అసద్ ఖాన్, నిజామాబాద్ వైస్ ప్రెసిడెంట్ బోదు అశోక్ కుమార్ ల ఆధ్వర్యంలో నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియం ఎదురుగా ప్రారంభి



ంచారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహీర్ బీన్ హందాన్,నూడ చైర్మన్ కేశ వేణు,కాంగ్రెస్ ఆర్మూర్ ఇంచార్జ్ వినయ్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి పూజలు నిర్వహించి,హాస్పిటల్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ..జిల్లా ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. హాస్పిటల్ యాజమాన్యం మాట్లాడుతూ.. మా హాస్పిటల్ నందు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్డియాలజీ,న్యూరాలజీ, గైనాలజీ,ఈ ఎన్ టీ, పల్మనాలజీ,క్రిటికల్ కేర్ కు సంబంధించిన అన్ని వైద్య సేవలు అందుబాటు లో ఉంటాయన్నారు.అతి తక్కువ ధరలతో కార్పొ రేట్ వైద్యం నిజామాబాదులో అందిం చాలన్న సంకల్పంతో ఇక్కడ ప్రారంభించడం జరిగిందన్నా రు.జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ప్రముఖ వైద్యులు,హాస్పిటల్స్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్యామ్ గోపాల్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కోర్టులకు ప్రభు త్వ న్యాయవాదిగా నియమితులైన కే శ్యాం గోపాల్ రావు సోమవారం రోజున బాధ్యతలను స్వీకరిం చారు.కామారెడ్డి జిల్లా కోర్టుతో పాటు జిల్లా అదనపు కోర్టులకు ప్రభుత్వ అడ్వకేట్ గా శ్యాం



గోపాల్ రావును నియమిస్తూ ప్రభుత్వం న్యాయశాఖ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. సోమవారం ఇంచార్జ్ ఏజిపి జగన్నాథం నుంచి బాధ్య తలను స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ వి ఆర్ ఆర్ వరప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందిం చారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి వరప్రసాద్ మాట్లాడుతూ పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అలాగే భార్ అసోసియేషన్ కార్యక్రమంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పలువు రు సీనియర్ న్యాయవాదులు పుష్పగుచాలని అందించి అభినందనలు తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో భార్ అసోసియేషన్ అధ్యక్షుడు నంద రమేష్ తో పాటు న్యాయవాదులు శంకర్ రెడ్డి,, బిక్షపతి,చింతల గోపి, రజనీకాంత్, సతీష్, జయ ప్రకాష్,ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ లైటింగ్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**సూర్య నిజాంసాగర్**

బిచ్కుంద మండల కేంద్రంలో కొనసాగుతున్న సెంట్రల్ లైటింగ్ పనులను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు సోమవారం పరిశీ లించారు. వర్షాకాలం నేపథ్యంలో



ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులలో జాప్యం చేయకుండా త్వరత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి హెూమియో సదస్సులో రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా ఎన్నికైన డాక్టర్ హరీష్ గౌడ్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాకు చెందిన హెూమియోపతి డాక్టర్ పి హరీష్ గౌడ్ రాష్ట్ర హెూమియో పతి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు డాక్టర్ నిషికత తాపే ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర స్థాయి కరీంనగర్ జిల్లాలో నిర్వహించిన సదస్సులో ప్రత్యే క సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గుజరాత్ కు చెందిన డాక్టర్ నిషికత తాపే ఎన్నికల అధికా రిగా వ్యవహరించి డాక్టర్ చంద్రశేఖర రావుని రాష్ట్ర అధ్యక్షునిగా హరికృష్ణ ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కామారెడ్డి జిల్లాకు చెందిన పి హరీష్ గౌడ్ సంయుక్త కార్యదర్శి గా ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ హరీష్ గౌడ్ మాట్లాడుతూ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెూమియో ఫిజీషియన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చంద మరియు డాక్టర్ మధు వారణాసి హైదరాబాద్ గారికి కరీంనగర్ మిత్రులందరికీ నాయొక్క హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ బాధ్యతను తనకు ఇచ్చినందుకు హెూమియోపతి అభివృద్ధికి ఒక జిల్లాలోనే కాకుండా రాష్ట్రం లో హెూమియోపతి గురించి పూర్తి స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తానని ఆయన పేర్కొన్నారు.నాపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యత నాపై ఉంచి నందుకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్రంలోనిఅన్ని జిల్లాల్లో గల హెూమియోపతి డాక్టర్లు భారీ సంఖ్యలో హాజరైనట్లు ఆయన తెలిపారు.

## చేపల వేటకు వెళ్లి జాలరి మృతి

**సూర్య బోధన్ రూరల్**



బోధన్ మండలం బండర్ పల్లి గ్రామానికి చెందిన పలకాడ్ సాయికుమార్ (25) అనే యువకుడు పసుపు వాగులో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందినట్టు బోధన్ రూరల్ ఎస్సై మచ్చేం దర్ రెడ్డి తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి రూరల్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## నిజాంసాగర్ ప్రాజెక్టులో చేపల వేట నిషేధం

**సూర్య నిజాంసాగర్**

నిజాంసాగర్ ప్రాజెక్టులో చేపల వేట పై నిషేధం విధించినట్లు అచ్చంపేట్ ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్ డోల్ సింగ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు జులై 1వ తేదీ నుండి ఆగస్టు 31వ తేదీ వరకు చేపల వేట పై నిషేధం కొనసాగుతుందన్నారు. జూలై, ఆగస్టు నెలలలో వర్షాలకు నిజాంసాగర్ రిజర్వాయర్లో నీటి ప్రవాహం అధికమై, జలాశయంలో ఉండే వివిధ రకాల చేపలు సహజంగా ప్రేరణ చెంది కోట్ల సంఖ్యలో సంతానం, బ్రీడింగ్ ను చేయడం వలన జలాశయంలో చేపల ఉత్పత్తి పెరిగి చేపల వేట పై ఆధారపడే మత్స్యకారులకు ఉపాధి దొరుకుతుందన్నారు. చేపల వేట నిషేధం సమయంలో మత్స్యకారులు చేపలు, రొయ్యలు పట్టవద్దని పేర్కొన్నారు. ఆదేశాలు పాటించని మత్స్యకారులపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోబడతాయన్నారు.

## పదవీ విరమణ పొందడం సర్వ సాధారణమే

**సూర్య రెంజల్**



ఉద్యోగరీత్యా పదవి విరమణ పొందడం సర్వసాధారణమైన అని మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు అన్నారు. సోమవారం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు విశ్వబ్రా హ్మణ గంగాధర్ పదవీ విరమణ పొందడంతో పాఠశాల ఉపాధ్యాయ బృం దం విద్యార్థుల ఆధ్వర్యంలో పూలమాల, శాలువలతో దంపతులను ఘనం గా సన్మానం చేపట్టారు. ఉపాధ్యాయ వృత్తిలో గంగాధర్ ఎంతోమంది విద్యా ర్థులను ఉన్నత శిఖరాలు అవరోధించేలా తీర్చిదిద్దారని, మంచికి మారుపేరు గా నిలిచాడని అన్నారు. ఈ కార్యక్రమంలో నీలా ప్రధానో పాధ్యాయులు శంకర్, పిఆర్టియు మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, కార్యదర్శి కిషోర్, ఉపాధ్యాయులు బృందం, విద్యార్థిని విద్యార్థులు, కుటుంబీకులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఎల్లారెడ్డి సుపరిచిత ఆత్మీయ గురువు నారాయణ కు శాలువాతో సన్మానించిన ఎల్లారెడ్డి విద్యార్థిని విద్యార్థులు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డిపట్టణ కేంద్రంలో 20 సంవత్సరాల క్రితం, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో, ఎల్లారెడ్డి మండలంలో సుదీర్ఘ కాలం (16 సంవత్సరా లు) వివిధ పాఠశాలల్లో బోధించిన గురువు నారాయణ సోమవారం నిజామాబాద్ జిల్లాలోనీ జిల్లా పరిషత్ హై స్కూల్, లో పదవి విరమణ పొందినట్లు తెలిపారు ఈ ప్రాంతంలో చాలా మంది విద్యార్థులకు నాణ్యమై న విద్య బోధన ను అందించారు.గురువు బోధన వలన చాలా మంది విద్యార్థులు ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారు.తమ ప్రియమైన గురువు పదవి విరమణ పొందుతున్న విషయం తెలుసుకొని పూర్వ విద్యార్థులు వెళ్ళి గురువు గారికి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేసి శాలువ తో సన్మానించారు

## పరుమల్లలో వైద్య శిబిరం

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పరుమల్ల గ్రామంలో సోమవారం వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు వైద్యాధికారి రాంబాయి తెలిపారు.గ్రామంలో 30 మంది తోపాటు విద్యార్థులకు కూడా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగిందన్నారు.ఎలాంటి జ్వరం కేసులు నమోదు కాలేదన్నారు.గ్రామంలో వాడవాడలో పంచాయతీ కార్యదర్శి రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో దోమల నాశిణి ఫాగింగ్ వేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రాధిక,ఆశ కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# నేరస్థుడు ఎంతటి వారైనా చట్టం నుండి తప్పించుకోలేరు

**- మహిళపై హత్యాయత్నం కేసులో నిందితుడికి మూడేళ్ల జైలు శిక్ష 100 రూపాయల జరిమాన - జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర,**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి 08**

కామారెడ్డి జిల్లాలోనిమాచారెడ్డి మండలంలోని నెమ్మిలిగుట్ట తండాకు చెందిన జెరుపుల నవీన్ ( 24) తన వదిన జెరుపుల సంకి వేరే వారితో సన్నిహితంగా ఉంటుందని అనుమానంతో 2017 ఫిబ్రవరి 24న మాంసం కోసే కత్తితో ఆమెను పొడిచి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ మేరకు మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నం: 34/2017, సెక్షన్ 307 %ఖూజ% కింద నమోదు చేసి, దర్యాప్తు నిర్వహించి నిందితుడిని కోర్టుకు హాజరు పరిచారు.
ఈ కేసులో 2023లో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, కామారెడ్డి నిందితుడికి మూడేళ్ల జైలు శిక్ష మరియు ?100 జరిమానా విధించింది. అనంతరం నిందితుడు జిల్లా కోర్టులో అప్పీల్‌కు వెళ్లగా, సోమవారం రోజు జిల్లా న్యాయమూర్తి %జ.ు. ఎ==% వర ప్రసాద్ విచారణ అనంతరం నిందితుడికి గౌరవ సీనియర్ సివిల్ జడ్జి 2023 శిక్ష మూడేళ్ల జైలు శిక్షతో పాటు ?100 జరిమానా సరైనదే అంటూ తీర్పునిచ్చారు. సరియగు పద్ధతిలో కేసు విచారణ చేసి



పకడ్బందీ ఆధారాలతో నిందితునిపై కోర్టు యందు అభియోగ పత్రం వేయడం జరిగింది. కావున ఇట్టి కేసులో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, కామారెడ్డి, ఇచ్చిన తీరుపై అప్పీల్‌కు వెళ్ళినప్పటికీ, శిక్ష సరైనదే అని గౌరవ జిల్లా న్యాయమూర్తి తమ తీర్పు వెల్లడించారు. ఈ కేసులో బాధితురాలు కు న్యాయం జరగడానికి కృషి చేసిన దర్యాప్తు అధికారులను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అభినందించారు.

## బాన్సువాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా సుధాకర్ గౌడ్

**సూర్య- బాన్సువాడ రూరల్**



బాన్సువాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా బైరి సుధాకర్ గౌడ్ ఎన్నికయ్యారు. సీనియర్ జర్నలిస్టులఆధ్వర్యంలో బాన్సువాడ పట్నంలోని ముదిరాజ్ సంఘంలో ఎన్నికలు నిర్వహించారు. 69 మంది జర్నలిస్టులు ఓటింగ్ లో పాల్గొన్నారు. సుధాకర్ గౌడ్, మామిళ్ళ రాజు అధ్యక్ష పదవికి పోటీపడ్డారు. సుధాకర్ గౌడ్ కు 40 ఓట్లు రావడంతో విజేతగా ప్రకటించారు. ప్రధాన కార్యదర్శి పదవికి ఇద్దరు పోటీ పడగా గంట చంద్రశేఖర్ కార్యదర్శి గా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ప్రమోద్ రెడ్డి, శ్యాంసుందర్, కోశాధికారిగా రుద్రంగి అశోక్, జాయింట్ సెక్రటరీగా అరుణ్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా సలీం, జాకీర్, నజీర్, సుధీర్, మహేష్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం నిర్విరావంగా కృషి చేస్తానన్నారు. జర్నలిస్టు సలహాలు సూచనలు తీసుకుంటూ, ప్రెస్ క్లబ్ బలోపేతానికి పాటు పడతానన్నారు. అధ్యక్షునిగా ఎన్నికైన సుధాకర్ గౌడ్ ని జర్నలిస్టులతో పాటు పలువురు అభినందించారు.

## పింఛన్ దారులకు తప్పని తిప్పలు

**- దోమకొండ పోస్ట్ ఆఫీస్ ముందు నిరీక్షణ**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతి**



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో సోమవారం నాడు వివిధ రకాల పించందారులు పడిగాపులు కాస్తున్నారు. పోస్ట్ ఆఫీస్ లో బి పి ఎం పంపిణీ దారులు (2) మిషన్లు ఉండడం.మళ్ళీ ఈ నెల ఆఖరి రోజు కావడం తో పించన్ తీసుకునేవారు రద్దీ గా మారడంతో పించన్ దారులు అవస్థలు పడుతున్నారు. పింఛన్ యంత్రాల సంఖ్య పెంచాలని గ్రామస్థులు కోరుతున్నారు. దీనిపై పింఛన్దారులు తీవ్ర అసహనం చెందుతున్నారు. ఉన్నతాధికారులు విషయమై చర్యలు తీసుకొని కౌంటర్లను పెంచి తొందరగా వయోవృద్ధులను ఇబ్బంది కలగకుండా చూడాలని దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

## కామారెడ్డి ఆర్ అండ్ బి నూతన ఈఈ గా పి మోహన్

**- ఎస్ ఈ ప్రమోషన్ పై రవిశంకర్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలో రోడ్ల భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేస్తున్న కే రవిశంకర్ ప్రమోషన్ పై ఎస్ ఈగ బదిలీపై వెళ్లారు ఆయన స్థానంలో బాన్స్వాడ డిప్యూటీగా డీ ఈ గా పనిచేస్తున్న పి. మోహన్ గత కొన్ని రోజులుగా కామారెడ్డి డి గా కూడా బాధ్యతలు అదనం బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు ఈ నేపథ్యంలో రవిశంకర్కు ప్రమోషన్ రావడంతో ఆయన స్థానంలో మోహన్ కు ప్రమోషన్ రావడం తో సోమవారం రోజున ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ఆశీష్ సర్వాన్ ను మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛమిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయన నభినందించి అనంతరం వర్షాకాలం సందర్భంగా సంబంధిత రోడ్లు దెబ్బ తినే అవకాశాలు ఉన్నాయి కాబట్టి ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని ఆయనకు సూచించారు. ఈ సందర్భంగా ఈ మోహన్ మాట్లాడుతూ జిల్లా రోడ్ల అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## నిజాయితీ చాటిన యువకుడు

**సూర్య,భీమ్‌గల్**



భీమ్‌గల్ పట్టణ కేంద్రంలోని ముచ్కూర్ ఎక్స్ రోడ్ లో కొలిప్యాక కి చెందిన ప్రశాంత్ అనే డెలవరి బాయ్ తన ఫోన్ ని పోగొట్టుకున్నాడు. దీంతో సిద్దపల్లికి చెందిన కునే నరేష్ అనే ఆటో డ్రైవర్ కి ఉదయం భీమ్‌గల్ కి వస్తున్న సమయంలో రోడ్డు పై మొబైల్ దొరకడంతో దానిని పోలీసుల సమక్షంలో ఫోన్ పోగొట్టుకున్న ప్రశాంత్ కి తిరిగి అందించి కూనే నరేష్ నిజాయితీని చాటుకున్నారు. గతంలో కూడా పర్స్ దొరికితే ఇలాగే పోగొట్టుకున్న వ్యక్తి కి అందించినట్టు నరేష్ తెలిపాడు .అతని నిజాయితీకి స్థానికులు అభినందించారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

**సూర్య- నవీపేట్**



బాసర రహదారికి ఇరు వైపుల ఆనుకుని ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. సోమవారం మండల కేంద్రంలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి ని స్థానిక నాయకులు కలిసి ఈనెల 23న ట్రాఫిక్ అంతరాయం వల్ల ఇంటర్ విద్యార్థిని లారీ కిందపడి మృతి చెందిన సంఘటన ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రహదారికి ఇరువైపులా అక్రమ నిర్మాణాలు చేపట్టడం వల్లే ట్రాఫిక్ సమస్య ఏర్పడి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. కాబట్టి అక్రమ కబ్జాలను తొలగించి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలని కోరారు. స్పందించిన ఆయన రహదారికి ఇరువైపుల అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకొని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని స్థానిక ఎస్సై వినయ్ కుమార్ ని ఆదేశించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో తెరాస నాయకులు సూరిబాబు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు బండారి రాజశేఖర్, సహకార సంఘం డైరెక్టర్లు గణేష్, రాము పాల్గొన్నారు.

## దుబ్బ పెద్దమ్మ గుడి నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య ఇందూర్:**



నిజామాబాద్ దుబ్బ కాలనీలో గల పెద్దమ్మ గుడి కి సంబంధించిన నూతన కార్యవర్గ ఎన్నికలు సోమవారం నిర్వహించారు. గౌరవ అధ్యక్షుడిగా,దారం సాయిలు, గడుగు గంగాధర్, తొందూర్ అశోక్, అర్జున్ ప్రకాష్ నియమితులు అయ్యారు.. అధ్యక్షునిగా అర్జున్ కిరణ్ ఉపాధ్యక్షులుగా కౌడపు రణధీర్, ప్రధాన కార్యదర్శిగా గంట చిన్న భూమన్న, కోశాధికారిగా కౌడపు రఘువీర్,, సహాయ కార్యదర్శిగా ఇందూర్ అశోక్, అందం బాలరాజ్, తోందూరు కృపాకర్రా,జేందర్ ఆకుల రాము, బంటు నరేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రానున్న కాలంలో గుడి అభివృద్ధి కోసం కృషి చేస్తానని నూతన కార్యవర్గం తెలిపారు..

## కాంగ్రెస్ నాయకులతోనే కోర్ట్ మంజూరు

**సూర్య,భీమ్‌గల్**



కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, బాల్కొండ నియోజకవర్గం పార్టీ ఇంచార్జి ముత్యాల సునిల్ కుమార్, తెలంగాణ మినరల్ డెవోలోప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్, స్టేట్ కోఆపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, సహకారంతోనే కు కోర్ట్ మంజూరు అయినట్టు పార్టీ మండల అధ్యక్షులు బొదిరే స్వామి అన్నారు. భీమ్‌గల్ పట్టణం లో కోర్ట్ మంజూరు చేస్తూ హైకోర్ట్ ఉత్తర్వులు మంజూరు చేయడం తో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షులు, బాల్కొండ పార్టీ ఇంచార్జి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్ట్ మంజూరు కు సహకరించిన నాయకులకు, అధికారులకు, హై కోర్ట్, జిల్లా కోర్ట్ జడ్జి లకు, న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ స్టేట్ ఏర్పడిన తరువాత పదేండ్లు పాలించిన పాలకులు పట్టించుకోలేదని విమర్శించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు జేజే నర్సయ్య, కుంట రమేష్, అనంత్ రావు, గోపాల్ నాయక్, కొరడీ రాజు, కన్నెసురేందర్,మల్లెల లక్ష్మణ్, బంగ్లా దేవేందర్, నీలం రవి, మోహన్, లింబాద్రి, సురేష్, జేమ్స్, శ్రీను, దినేష్, లాయర్లు చైతన్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు గ్రామపంచాయతీలలో సర్వే చేయించాలని జిల్లా కలెక్టర్ కు వినతి వినతి

**సూర్య రాజంపేట**



రాజంపేట:రెండు గ్రామపంచాయతీలలో సర్వే చేయించాలని జిల్లా కలెక్టర్ కు వినతి అందజేసినట్లు ఆర్గొండ గ్రామస్తులు తెలిపారు సోమవారం గ్రామస్తులు అందరూ కలిసి గ్రామపంచాయతీ సరిహద్దుల విషయంపై ప్రత్యేక అధికారి ఎంపీడీవో రఘురాం అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ నిర్వహించడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్గొండ రెవెన్యూ గ్రామపంచాయతీ విభజన చేసినప్పుడు గ్రామస్తులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా గ్రామపంచాయతీకి ఆనుకొని ఉన్న భూములను పక్కన ఉన్న గ్రామ పంచాయతిలో కలపడం పై గ్రామసభ ఏర్పాటు చేసుకొని రెండు గ్రామాల పంచాయతీల హద్దులు సర్వే చేయించి గ్రామాల మధ్య సరిహద్దులు విభజించి మాకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాలనాధికారికి వినత పత్రం అందజేశారు అనంతరం ఆర్డీఓ కి కూడా వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు

## ఆడబిడ్డలకు వరం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్..

**- చెక్కుల పంపిణీలో సుదర్శన్ రెడ్డి.**

**సూర్య- నవీపేట్**



పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్ల కొరకు ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ఆడబిడ్డలకు వరం లాంటిదని బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యేసుదర్శన్ రెడ్డి అన్నారు. మండలానికి మంజూరైన 66 కల్యాణ లక్ష్మి, 20 షాదీ ముబారక్ చెక్కులను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో లబ్ధిదారులకు సోమవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆడపిల్లల పెళ్లిల కొరకు ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ఆడబిడ్డలకు వరం లాంటిదని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేస్తున్నామని, ఇలాంటి పథకాలు అమలు చేయడానికి నెలకు 5 వేల కోట్ల ఖర్చు అవుతుందని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల వల్ల ఉద్యోగస్తులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి 40 కోట్ల ఖర్చుతో ఒక్కొక్కరికి ఇంటి నిర్మాణానికి 5 లక్షలు చొప్పున మంజూరు చేసామని, అదనంగా మహిళా సమైక్య నుండి లక్ష రూపాయలు వరకు అప్పు తీసుకునే సౌకర్యంకల్పించి, నాణ్యమైన ఇసుకను ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు డబ్బులు ఆశించకుండా ఓటు వేయాలన్నారు. పదవ తరగతి పరీక్షలలో ప్రభుత్వ పాఠశాలలు 94% ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమని, పాఠశాలలలో సకల సౌకర్యాలు కల్పించామని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. కొంతమంది ఉపాధ్యాయులు హాజరు పట్టికలో సంతకం చేసి విధులకు డుమ్మా కొడుతున్నారు. కాబట్టి అలాంటివారిని పసిగట్టి సస్పెండ్ చేయాలని, గ్రామాలలో అర్హత కలిగి ఉండి ఇందిరమ్మ ఇల్లు, పింఛను రాని వారిని గుర్తించి మంజూరు చేయాలని ఎంపీడీవో నాగనాథ్ ను ఆదేశించారు. భూభారతి తో పాటు ఇతర సమస్యలు ఏవైనా ఉంటే తొందరగా పూర్తి చేయాలని తహసిల్దార్ వెంకటరమణను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులతోపాటు అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

